పెండింగ్ నీటి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి

- పోలవరం ప్రాజెక్టు నీటిని ఉత్తరాంధ్రకు సరఫరా చేయాలి
- వంశధార, ఆఫ్‌షోర్ పనులు పూర్తిచేసి రెండు పంటలకు సాగు నీరందించాలి

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్ట్స్ పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగు నీరు అందించుటకు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ఆరోపించారు. సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నాడు శ్రీకాకుళం కలక్టరు కార్యాలయం వద్ద నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగంలో పని చేస్తూ జీవిస్తున్నారని అన్నారు. పెండింగ్ నీటి ప్రాజెక్ట్స్ పూర్తి చేసి సాగు నీరు అందించుటలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నీటి వాటాను ఉత్తరాంధ్ర జిల్లాలకు వెంటనే పంపకాలుచేసి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార, ఆఫ్ షోర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేసి తక్షణమే రెండు పంటలకు సాగునీరు అందించాలని కోరారు. శిధిలమైన వంశధార కాలువలు మరమ్మతులు చేసి కాలువ శివారు భూములకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. వంశధార, ఆఫ్ షోర్ రిజర్వాయర్,కాలువ నిర్మాణాలకు భూములిచ్చి త్యాగం చేసిన నిర్వాసిత రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆదుకొనుటలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి డోల శంకర రావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి, ఏ.ఐ.టీ.యు.సి. జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, ముఖ్య సలహాదారు చిక్కాల గోవింద రావు, సీపీఐ నాయకులు నిమ్మాడ కృష్ణమూర్తి, గార మండల కార్యదర్శి చుక్క వెంకట రావు, కొల్లి దుర్గా రావు, పంచిరెడ్డి అప్పారావు, పోలోడు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-పాతపట్నం : నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి నివాసంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు డిఈఈ మరియు జేఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉద్దానానికి తాగు నీరు కోసం చేపట్టిన ప్రాజెక్టు పనుల్లో భాగంగా మెళియాపుట్టి, హిరమండలం, పాతపట్నం మండలాలకు తాగునీరు అందించేందుకు రూ.265 కోట్లు అనుసంధానంగా కేటాయించిన వాటిపై పలు డ్రాయింగ్‌లను పరిశీలించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖాధికారి సందర్శన

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి మండలం లింగాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ అధికారి జి.పగడాలమ్మ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు.ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఏ విధంగా తర్ఫీదిస్తే పూర్తి ఫలితాలు సాధించ వచ్చనే విషయంపై సూచనలు సలహాలు ఇచ్చారు.ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఇచ్చిన బై జ్యూస్ ట్యాబ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయు లకు తగిన సూచనలు మరియు సలహాలు ఇచ్చారు. ఈమెతో పాటు ప్రధానోపాధ్యాయులు ఎం.అనురాధ, ఉపాధ్యాయులు సింహాచలం, సూర్య ప్రకాష్, శైలజ సుభాషిని, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, పాపారావు, ఇందుమతి, నారాయణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బొడ్డపాడు క్రీడా పోటీలు

విశాలాంధ్ర-పలాస : మండలం బొడ్డపాడు గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలను బుధవారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభిస్తారని కాశీబుగ్గ సి.ఐ శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్.పి రాధిక ఆదేశాల మేరకు పోటీలతోపాటు శ్రీకాకుళం జెమ్స్, కిమ్స్ ఆసుపత్రులకు చెందిన వైద్య నిపుణులతో ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు భూకబ్జాలపై స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు పలాస నియోజకవర్గంలో నెలకొన్న భూసమస్య(కబ్జాలపై) స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి సీదిరి అప్పలరాజు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, పలాస ఆర్డీవో, పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారని తెలిపారు.

పాఠశాలలు తనిఖీ

విశాలాంధ్ర-మందస : మండలం బొగాబంద, కుల్లోగాం, కొంకడాపుట్టి, బసవసాయి గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఎం.ఇ.వో ఎం.లక్ష్మణరావు తనిఖీలు చేశారు. పాఠశాల రికార్డులను, పని తీరును పరిశీలించి విద్యార్థుల విద్యాప్రగతిపై ఆరా తీశారు. విద్యార్థులను బోధనాంశాలపై ప్రశ్నించి వారి నుంచి సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యాబోధనపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల అభివృద్ధి కోసం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

ఎస్సీ స్మశాన వాటికల స్థలాలను సబ్ కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలోగల నారాయణవలస, దుప్పిలపాడు, శ్రీజగన్నాధపురం, జీయన్నపేట గ్రామాల ఎస్సీ స్మశాన వాటికలు ఏర్పాటు కోసం స్థలాలను మంగళవారం టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. తమ కులస్థులకు స్మశాన వాటికలు లేక దానసంస్కారాలకు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆ కులస్థులు ఇటీవల టెక్కలి సబ్‌కలెక్టర్ పిర్యాదు చేశారు. దీంతో ఆయన స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మతో కలిసి ఆయా గ్రామాలో పర్యటించి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివ, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ప్రగతికి నాంది 'ఆసరా'

రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మహిళల ఆర్థిక ప్రగతికి నాంది ఆసరా పథకం అని, ఇందులో భాగంగా ఆ రోజు బ్యాంకులకు డ్వాక్రా సంఘాలు బకాయి పడ్డ రుణాలను నాలుగు విడతలుగా తీర్చేందుకు సీఎం నిర్ణయించారని, ఇప్పటికే మూడు విడతల్లో చెల్లింపులు పూర్తయ్యాయని పేర్కొంటూ రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత అమలులో భాగంగా శ్రీకాకుళం మండలం కిల్లిపాలెంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మాన మాట్లాడుతూ.. బాధ్యత గల ఇల్లాళ్లికి అన్ని హక్కులూ కల్పించాలి అన్న ఉద్దేశంతోనే జగన్ మోహన్‌రెడ్డి అన్ని పథకాలనూ వారికే వర్తింపజేస్తున్నారన్నారు. 2019 ముందు వరకూ పాదయాత్ర చేసి మన కష్టాలను తెలుసుకున్నారు కనుక జగన్ ఇన్ని పథకాలు సమర్థంగా అమలు చేయగలుగుతున్నా రన్నారు. మగువల ఆర్థిక స్వావలంబనకు కారణం అవుతున్నారని, అధికారంలోకి వచ్చిన తరువాత జగన్‌కు ఇటువంటి పథకాలు అమలు చేసేందుకు వీలు కలిగిందంటే అందుకు కారణం మీరేనని, మా లాంటివారికి అధికారం ఇచ్చే అధికారం మీకే ఉందని, ఆ విషయం గ్రహించాలన్నారు. మీరు మద్దతు ఇస్తేనే ఆరోజు జగన్ అఖండ మెజార్టీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగారన్నారు. అందుకు ప్రతిఫలంగానే ఈరోజు ఇన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు వీలు కలిగిందన్నారు. ఏడాది వరకూ ఇవన్నీ ఇచ్చేందుకు ఆస్కారం ఉంది. ఒకవేళ అధికారం లేకపోతే మళ్లీ కష్టాలు మీకు తప్పవు. ఇదంతా దేనితో ముడి పడి ఉంది ఓటు తోనే, ఎక్కడో లేరు విలన్లు మీ ఇంట్లో ఉన్నారు. పథకాలు అన్నీ మహిళలకే వర్తింపజేస్తుండడం చాలా మంది పురుషులకు నచ్చడం లేదన్నారు. అందుకని పథకాలు వర్తించాలంటే, గౌరవానికి కారణం అయిన ప్రభుత్వం కొనసాగాలంటే జగన్‌కే మళ్లీ పట్టం కట్టాలన్నారు. ఈ రాష్ట్రంలోనే మహిళలు, అక్క చెల్లెళ్లు నాకు అండగా ఉంటారని, ఆశీర్వ దిస్తారని అంటున్నా రంటే మీరంతా ఆయనకు ఓటేస్తారు అన్న భావనతో ఆయన ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, పిడి డిఆర్డిఎ విద్య సాగర్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మలు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, రాష్ట్ర మాజీ మహిళా కమిషన్ చైర్మన్ త్రిపురాన వెంకటరత్నం, ఎంపిపి అంబటి నిర్మల శ్రీనివాస్, మాజీమున్సిపల్ చైర్ పర్సన్ మెంటాడ పద్మావతి, ఎచ్చెర్ల సూరిబాబు, జెడ్పీటీసీ రుప్పా దివ్య, చింతాడ మంజుల, ముకళ్ల సుగుణ, కామేశ్వరి, అంబటి శ్రీనివాస్ రావు, చల్లా రవి కుమార్, చిట్టి జనార్ధన రావు, ముకళ్ల తాత బాబు, గంగు నరేంద్ర, శిమ్మ రాజశేఖర్, గేదల చగలరావు, తంగి శ్రీపతి, ఏపీఎం వి. సుజాత తదితరులు పాల్గొన్నారు.

అమృత జలధారకు ఆర్థిక సాయం : కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఎస్సీ యువ పారిశ్రామికవేత్తల పథకం, అమృత జలధారకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది జిల్లా కలెక్టర్ శ్రీ కేష్ లాఠకర్ అన్నారు. 2022-23లో ఎస్సీ రైతుల వ్యవసాయ నీటిపారుదల సౌకర్యం, ఆదాయ ఉత్పాదక కార్యకలాపాల కోసం ఎస్సీ యువ పారిశ్రామికవేత్తల పథకం మరియు అమృత జలధారకు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం అయిన పీఎంఅజయ్ (ప్రధాన మంత్రి అనుచిత్ జాతి అభ్యుదయ యోజన)పై జిల్లా కలెక్టర్ కన్వర్జెన్స్ సంబంధిత శాఖల అధికారులతో కలెక్టరెట్ సమావేశం మందిరంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంజిఎన్ఆర్ఎ, వ్యవసాయం, ఎపిసిఎన్ఎఫ్, పరిశ్రమలు, భూగర్భ జలాలు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ఎన్ఇడిసిఏప్ మరియు ఎస్సీ కార్పొరేషన్ సంబంధిత శాఖలు అర్హులైన ఎస్సీ లబ్ధిదారులను గుర్తించి అర్హుల జాబితాను మార్చి 29లోగా ఇడి ఎస్‌సి కార్పొరేషన్‌కు అందించేయాలన్నారు. ఇడి ఎస్‌సి కార్పొరేషన్ లబ్ధిదారులను అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో కమ్యూనిటీ సహజ రైతుల కోసం విత్తనం ఇతర అనుబంధ పనిముట్లను సేకరించేందుకు రూ.10,000 ఆర్థిక సహాయం అందించడానికి 344 మంది ఎపిఎన్ఎఫ్ రైతులు గుర్తించబడ్డారు. అర్హులైన రైతులు ఆర్థిక సహాయం కోసం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడానికి వారి పేర్లను ఫార్వార్డ్ చేయడానికి స్థానిక రైతు భరోసా కేంద్రాలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లను సంప్రదించా లని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి, డి.పి.ఎం, ఈడి, ఎస్సీ కార్పొరేషన్ జిల్లాలోని ప్రకృతి వ్యవసాయం నిర్వహిస్తున్న రైతులకు గరిష్టంగా అర్హత కలిగిన విత్తనాన్ని అందించేం దుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కన్వర్జెన్స్ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్, డ్వామా పీడీ చిట్టిరాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామారావు, పరిశ్రమల శాఖ డీడీ ఉమామహేశ్వర్‌రావు, ఎల్‌డీఎం, డీపీఎం రేవతి, గ్రౌండ్ వాటర్ డీడీ సత్య జీవన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగురాలికి సీతయ్య ఫౌండేషన్ ఆశ్రయం

విశాలాంధ్ర-సోంపేట : జిల్లాలో జాతీయ రహదారులు, ఇతర ప్రాంతాల్లో దక్షత లేక అనాధలుగా తిరుగుతున్న మానసిక వికలాంగులను మనోబంధు సేవా సంస్థ చేరదీసి విశాఖపట్నంలోని మానసిక వికలాంగుల ఆసుపత్రిలో చేర్పించి వైద్యసేవలు అందించిన అనంతరం ఆరోగ్యవంతులుగా మారిన తర్వాత మనోబంధు సంస్థ జిల్లా సమన్వయకర్త బీన ఢిల్లీరావు, పర్యవేక్షకుడు సురేష్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి అఖిల్ తదితరుల సహాయంతో వైద్యసేవలు అందిన పురుషులను విశాఖపట్నం రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించగా, విజయనగరంకు చెందిన మంగమ్మ (55) అనే మహిళను మంగళవారం కంచిలి మండలంలోని సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. దక్షత లేని నిరాధార అభాగ్యులకు ఆశ్రయం కల్పించి సేవలందిస్తున్న సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులుగా సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు గుల్ల రమేష్, మోహన్‌లు తెలిపారు.

చేయిచేయి కలుపుదాం రాహుల్ని బలపరుద్దాం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : చేయిచేయి కలుపుదాం రాహుల్‌గాంధీని బలపరుద్దాం అనే నినాదంతో సంతబొమ్మాళి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పేడాడ పరమేశ్వరరావు, చింతాడ దిలీప్, కోత మధుసూదనరావు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

ఆనందరావు కుటుంబాన్ని ఎమ్మెల్సీ పరామర్శ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం రుంకుహనుమంతపురం మాజీ సర్పంచ్, గోక ఆనందరావు మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, టెక్కలి జడ్పిటిసి దువ్వాడ వాణి మంగళవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితోపాటు పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయులు (గోవిందరావు) మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు మోడీ భాస్కర్ రెడ్డి, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు లక్కివలస సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి, పాలతగాం సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, యువ నాయుకులు నక్కిట్ల నరేష్, అట్టాడ అప్పల నాయుడు, వైకాపా నాయకులు, అభిమానులు ఉన్నారు.

పాలతలగాంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం పాలతలగం పంచాయతీలో గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వాడ ప్రతి ఇంటికి వెళ్లి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీరు చెప్పిన సమస్యలను ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ఆయనతోపాటు టెక్కలి జడ్పిటిసి దువ్వాడ వాణి, సంతబొమ్మాళి మండలం పిఏసిఎస్ అధ్యక్షులు కెళ్ళి జగన్ నాయకులు (గోవిందరావు),, మండల వైస్ ఎంపీపీ ప్రతినిది నక్క భీమారావు, మండల సచివాలయ సచివాలయాల కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు మోడీ భాస్కర్ రెడ్డి, పాలతగాం సర్పంచ్ నక్కిట్ల అప్పన్న, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు, లక్కీ వలస సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి, మేఘవరం పంచాయతీ సర్పంచ్ పరపతి సునీత శ్రీనివాసరెడ్డి, రంకుహనుమంతుపురం పంచాయతీ సర్పంచ్ ఎన్ని మన్మధరావు, మండల వైకాపా పార్టీ యువ నాయకులు నక్కిట్ల నరేష్, పాలతలగం ఎంపీటీసీ ప్రతినిధి పట్టాడ అప్పలనాయుడు, వైకాపా నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవా భావం వుండాలి : ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-ఆమదాలవలస: విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకోవాలని చిట్టివలస సర్పంచ్ గుజ్జల జగదీశ్వరి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆమదాలవలస జాతీయ సేవా పథకం విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో మంగళ వారం చిట్టివలస గ్రామంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటువంటి సేవా సంస్థల ద్వారా విద్యార్థుల కు మంచి నడవడికను, సేవా గుణాన్ని అందజేసే శిక్షణను ఇచ్చి మంచి వ్యక్తులుగా తీర్చి దిద్దాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ఆరంభించారు. సమాజాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థల సేవలు అమూల్యమైనవని ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్వీఎల్ నారాయణరావు, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ జె.వెంకటేశ్వరరావు లు అన్నారు. నైతిక విలువలు పెంపొందించు కునేందుకు విక్రమాలు వేదికగా నిలుస్తాయని నిర్వా హకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ నరసింగరావు, చంద్రశేఖర్, పెంటయ్య అధ్యాపకులతో పాటు వాలంటీర్లు స్థానికులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపడాలి : మంత్రి డా. సీదిరి

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ కె.టి రోడ్డులో పారిశుద్ధ్యం మెరుగుపడాలని, పారిశుధ్య నిర్వహణ అస్వస్థతంగా ఉండే సహించేది లేదని రాష్ట్ర పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం కాశీబుగ్గ 14వ వార్డులో గుడ్‌మార్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. కె.టి రోడ్డులో పారిశుధ్య పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దుఖాణంలో చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని, ఆ చెత్తను మున్సిపల్ చెత్త బండి వద్దకు తీసుకువెళ్లి వేయాలని సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహించినా చెత్తను రోడ్డుపై వేసినా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అందుకు మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు చొరవ చూపి అపారిశుద్ధ్యం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో పారిశుద్ధ్యానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని, అన్ని వార్డుల్లో విధిగా తనిఖీలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ బొర బుజ్జీ, మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్, సి.ఐ శ్రీనివాసరావు, కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, మున్సిపల్ విప్ శంకర్ పండా, నియోజకవర్గ సచివాలయ కన్వీనరు బడగల బల్లయ్య, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానం

- ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు
- 500 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

విశాలాంధ్ర-పొందూరు : విద్యతోనే ఉన్నత స్థానం అధిరోహిస్తామని, విద్య లేకపోతే వెనుకబడిపోతామని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. పొందూరు మండలంలోని లోలుగు ఎంపీయుపీ పాఠశాల, కెజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న 500 మంది విద్యార్థులకు అట్ట, పెన్నుతో పాటు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నప్పటి నుండి చదవడం అలవాటు చేసుకోవాలని, చదువు తోనే జ్ఞానం పెంపొందుతుందని, పుస్తకాలతో వందల వేల సంవత్సరాల నాటి మహానుభావుల అనుభవాలతో మనం ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. నిత్య విద్యార్థి అని, ఎంత నేర్చుకున్న, ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంటుందన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలను మహారాణులను చేయడమే జగన్ లక్ష్యం : జెడ్పీటీసీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్రంలో అన్ని రంగాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తూ ఉంటే, దానికి చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు కడుపులో మంటను వేసుకుంటున్నారని కోటబొమ్మాళి జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు అన్నారు. వైఎస్సార్ అసరా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్తపల్లి సచివాలయం పరిలో డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. కొత్తపల్లి సచివాలయం పరిదిలో వైఎస్సార్ ఆసరా పథకం 3వ విడత కింద మహిళ సంఘాల 42 గ్రూపులకు చెందిన 453 మందికి రూ. 20 లక్షల 30వేల, 281రూపాయిల చెక్కును పంపిణీ చేశారు. అలాగే మహిళలతో కలిసి కేక్‌ను కట్‌చేసి అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పక్షపాతి మన సీఎం జగనన్నయని, నిరంతరం మహిళా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలోని అక్కా చెల్లమ్మల ఆనందమే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో కూడా మహిళలందరూ సీఎం జగనన్న వెంట ఉంటూ మళ్ళీ జగనన్నను సీఎం చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొమ్మాళి ఇందిరమ్మ, ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, వెలుగు సీసీలు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మంచినీటి పథకం పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-నందిగాం : గ్రామాల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటారని, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ అభివృద్ధి చేస్తామని మంగళవారం మండలంలో సైలాడ పంచాయతీ రామచంద్రపురం గ్రామంలో జేజేఎం పథకంలో ఇంటింటికి మంచినీరు సదుపాయం కల్పనా పనులకు ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో తగునీటి సౌకర్యం కల్పిస్తామని సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అనే మహిళలను అన్ని రంగాల్లో ముందు ఉంచాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో అన్ని పథకాలకు మహిళలు పేరుతో ఇవ్వడంతో పాటు మహిళలను లక్ష అధికారులుగా చేయాలని సంకల్పంతో పథకాలన్నీ వారి ఖాతాల్లోకి వేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలంతా మళ్ళీ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళల జగన్మోహన్ రెడ్డికి పెద్ద ఎత్తున జేజేలు పలుకుతూ మళ్లీ

సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

హోమియో వైద్యులు పోలాకి ప్రవీణ్

విశాలాంధ్ర-కవిటి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని హోమియో వైద్యులు పోలాకి ప్రవీణ్ సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన కవిటి శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద విద్యార్థులకు సీజనల్ వ్యాధులు రాకుండా ఉచితంగా హోమియో మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే జాగ్రత్తలు తీసుకొని వైద్యుని సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా వాటర్ ప్యాకెట్ నీరు తాగకుండా ఉండాలని ఎండల తీవ్రత ఉన్నందున బయట వేడి ప్రదేశాల్లో తిరగడం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పండి బిందు మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : స్ఫూర్తి పోలీస్ బృందం

విశాలాంధ్ర-కవిటి : చెడు వ్యసనాలకు,సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని స్ఫూర్తి పోలీస్ బృందం సభ్యులు అన్నారు. ఈ మేరకు మండలంలోని దూగానపుట్టుగ గ్రామంలో మహిళ భద్రత మా బాధ్యత అనే కార్యక్రమాన్ని ఎస్ ఐ కె.రాము ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లకు ర్యాగింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తమను సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రేమ పేరుతో జీవితాలన నాశనం చేసుకోవద్దని అన్నారు. చిన్న చిన్న కారణాలకు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోకూడదన్నారు. ఒక్క క్షణం ఆలోచన చేస్తే దానికి పరిష్కార మార్గం దొరుకుతుందన్నారు.సమస్యలు వస్తే 100 డయల్ చేయాలని,లేదంటే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. అనంతరం ఎస్ఐ రాము మాట్లాడుతూ మహిళల భద్రత మా బాధ్యత అనే అంశం పై శ్రీకాకుళం జిల్లా ఎస్పీ జి రాధిక ఆదేశాల మేరకు స్ఫూర్తి పోలీస్ బృందం వారిచే కొజ్జిరియా, రాజపురం, కవిటి, జాడపూడి, ఆర్. బెలగాం, జగతి,పెద్ద కర్రివానిపాలెం, దూగానపుట్టుగ, సహలాలపుట్టుగ తదితర గ్రామాల్లో ఉదయం పూట పాఠశాలలు,జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సాయంత్రం సమయాల్లో గ్రామాలలో మహిళా భద్రత ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రేమ వంచనపై అవగాహన కలిగిస్తూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్నటువంటి యువతీ, యువకుల పట్ల జరిగే మోసాలు నేరాల కోసం వివిధ రకాల అంశాలపై నాటికలను ప్రదర్శిస్తూ తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూగానపుట్టుగ సర్పంచ్ భద్రాచలం, పోలీస్ సిబ్బంది, స్ఫూర్తి పోలీస్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని జాడపూడి రైల్వే స్టేషన్ కొజ్జిరియా గ్రామాల మధ్య సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి రైలు పట్టాల మధ్యలో మృతి చెందినట్లు మంగళవారం ఉదయం స్థానికులు గుర్తించారు. ఈ సమాచారాన్ని పలాస రైల్వే పోలీసులకు అందజేశారు. స్థానికుల సమాచారం మేరకు జి ఆర్ పి ఎస్సై షరీఫ్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గుర్తుతెలియని రైలు డి కొనడంతో ప్రమాదం సంభవించి నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తు కోసం మృతదేహాన్ని పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మంత్రి డా.సీదిరి, చైర్మన్ 'బల్ల' మధ్య భగ్గుమంటున్న విభేదాలు

రోడ్డున పడ్డ వైసీపీ రాజకీయాలు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో అధికార వైసీపీ రెండుగా చీలిపోయిందని పరిశీలికులు భావిస్తున్నారు. రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరి పోయాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. మంగళవారం 14వ వార్డులో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నిర్వహించిన గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్గొనకపోవ డంతో చర్చనీయాంశమవుతుంది. మంత్రి తనకు అనుకూలమైన కౌన్సిలర్లును వనిచేసుకొని వార్డుల్లో పర్యటించడంతో చైర్మన్ వర్గం గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఉద్యోగులు చైర్మన్ మాటలను బేఖాతర్ చేస్తూ ఉండడంతో ఇటీవల కమిషనర్ రాజగోపాల్ - చైర్మన్ గిరిబాబుల మధ్య బిల్లుల మంజూరులో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో డి.ఇ. కార్యాలయానికి తాళంవేసిన సంఘటన జరిగింది. దీనిపై మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆరా తీసినట్లు తెలుస్తోంది. మున్సిపల్ కార్యాలయంలో అధికార పార్టీ పేరుతో దళారుల దందా కొనసాగుతుండడంతో చైర్మన్ బల్ల గిరిబాబు, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపల్ చైర్మన్ గిరిబాబు 2011 వైసీపీ పార్టీ ఆవిర్భవం నుంచి ఈనాటికి కొనసాగుతున్నారు. వైసీపీ కౌన్సిలర్లులో కొంత మంది చైర్మన్ గిరిబాబు మధ్య విభేదాలు ఉన్నా యని, వీటిని పట్టించుకోకుండా తనదైన శైలిలో చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని మున్సిపాలన ను కొనసాగు తుండడంతో చైర్మన్‌పై మంత్రి డాక్టర్ సీదిరికి కొంతమంది కౌన్సిలర్లు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై సోమవారం కౌన్సిలర్లుతో మంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంకు చైర్మన్ బల్ల గిరిబాబు హాజరు కాలేదని సమాచారం. గుడ్‌మార్నింగ్ కార్యక్రమానికి ముందు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు స్వయంగా చైర్మన్ గిరిబాబుకు పలుమార్లు ఫోన్లు చేసినా స్పందన లేకపోవడంతో ఆయన లేకుండా మంత్రి గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించి పారిశుద్ధ్య సూపర్‌వైజర్‌తో సమీక్షా సమావేశం జరపడంతో ఇక నుండి తాను కూడా మున్సిపల్ పాలనలో తలదూర్చు తాననే సాంకేతాన్ని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఇచ్చినట్లు పలువురు భావిస్తు న్నారు. ఇప్పటికే చైర్మన్ పదవి చేపట్టి రెండేళు పూర్తయిందని, మరో మూడేళు మున్సిపాలిటీ ప్రజలకు స్వచ్ఛమైన అవినీతిలేనిపాలన అందిస్తామని చైర్మన్ బల్ల గిరిబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీరిద్దరి మధ్య గతంలోనే రెండుసార్లు విభేధాలు రావడం మధ్యవర్తులు కల్పించుకొని వీరికి రాజీ కుదిర్చినట్లు తెలుస్తోంది. మరో 10 నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో మున్సిపాలిటీ వైసీపీలో వర్గబేధాలు రావడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికైనా నాయకులిద్దరు తమ పంతాలను విడనాడి పార్టీ అభివృద్ధికి పాటుపడాలని లేకుంటే మున్సిపాలిటీ లో పార్టీ తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు దాపురిస్తాయని సీనియర్ నాయకులు వాపోతున్నారు.

పాలన చేతకాక అభాండాలు

- టీడీపీది ప్రజారంజక పాలన... - వైసీపీ ప్రజాకంటక పాలన
- టీడీపీ యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : పాలన చేతకాక, ప్రజాక్షేత్రంలో వ్యతిరేకతకు వైసీపీ ప్రభుత్వం గురవుతోందని, ఇది భరించలేక టీడీపీపై అభండాలు వేస్తోందని టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. గార మండలంలోని వైఎస్ ఆర్ ఆసారా కార్యక్రమంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలను మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేయకుంటే రాకపోతే సంక్షేమ పథకాలు అన్నీ తొలగిస్తారని, మీ చేతులు నరుక్కున్నట్టేనని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు వైసీపీని నమ్మి ఓట్లు వేసి గెలిస్తే ప్రజావ్యతిరేక విధానాలతో సీఎం జగన్‌మోహనరెడ్డి వారి గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులు, ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజల్ని దోచుకుతింటున్నారని తెలిపారు. ఒక్కఅవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి కూల్చివేతలు, ప్రజలపై వివిధ రకాల ఆర్థిక భారాలు మోపడం, ప్రజల పక్షాన ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టడం లక్ష్యంగా ఈ పాలన సాగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వ హాయంలోనే సాధ్యం అవుతుందని ప్రజలు పార్టీకి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు వైసీపీ పాలనపై అంసతృప్తితో ఉన్నారు కాబట్టి ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వారి తీర్పును స్పష్టంగా చెప్పారని వివరించారు. గతంలో వైఎస్ ఆర్ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ, 108 వంటి పథకాలను టీడీపీ ప్రభుత్వం కొనసాగించిందని, కానీ వైసీపీ అధికారం చేపట్టిన తరువాత చంద్రబాబు పేదల కడుపు నింపే అన్నక్యాంటీన్ పథకాన్ని తొలగించిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వానికి కూల్చడం తప్ప నిర్మించే ఆలోచన ఎక్కడిదని ఎద్దేవా చేశారు. మంత్రి స్థాయి వ్యక్తి ఇటువంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. 2024లో టీడీపీ విజయం సాధించి ప్రజా రంజక పాలన అందించడం ఖాయమని చెప్పారు.

మాతృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ

విశాలాంధ్ర-హిరమండలం : మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ అనే కార్యక్రమాన్ని పాతపట్నంకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో, మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అవలంగిలో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు బి.గొల్లవాడు అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేటి ఆధునిక ప్రపంచములో తల్లిదండ్రులపైన వారి పిల్లలకు, గురువులు పైన వారి విద్యార్థులకు, ప్రేమానురాగాలు కొరవడుతున్నాయి. గురు భక్తి లోపిస్తున్నది. నైతిక విలువలు సామాజిక విలువలు కొరవడుతున్న ఈ తరుణంలో విద్యార్థులలో వాటిని పెంపొందించడం కోసం తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమాన్ని చేపట్టడం మంచిదని సర్పంచ్ పాండ్రంకి పల్లవి అన్నారు. హిరమండలం మండల విద్యాశాఖ అధికారి కే రాంబాబు మాట్లాడుతూ పిల్లలలో గురుభక్తి, తల్లిదండ్రులపై భక్తి పెరగడానికి పాదపూజ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు.

ఈ సందర్భంగా రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలో మొక్కలు నాటారు.

- పరీక్ష సామాగ్రి పంపిణీ... 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి కావలసిన పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. రోనంకి అప్పలస్వామి ప్రముఖ సాహితీ వేత్త టెక్కలి మండలం ఇజ్జివరం గ్రామానికి చెందిన రోణంకి అప్పలస్వామి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రములో సారవకోట మండలం ఎంఈఓ మద్దు వెంకటరమణ, కరణం గోవిందయ్య, పాండ్రంకి లీలా మోహన్, రిటైర్డ్ తెలుగు భాష ఉపాధ్యాయులు బంధన శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గేదెల డిల్లేశ్వరరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రేగేటి చంద్ర మోహన్ రావు, కే. కోటేశ్వర రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రమశిక్షణ, సమయపాలన నేర్చుకోవాలి

విశాలాంధ్ర-సోంపేట : విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సమయపాలన నేర్చుకోవాలన్న తపన ఉండాలని ప్రముఖ మనస్తత్వ శాస్త్ర నిపుణులు రాంబుడి గణపతి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలం బేసి రామచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకుని తమ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని సందేశం ఇచ్చారు. గ్రామ సర్పంచ్ ప్రతినిధి బుద్దాన శ్రీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తి చేయాలని ముఖ్యంగా బాలికలు 10వ తరగతితోనే చదువు ఆపకుండా తమ బంగారు భవిష్యత్ కోసం ఉన్నత చదువులు చదవాలని కోరారు. హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు వినయం కలిగి ఉండాలని, 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలు గూర్చి హితోపదేశం చేశారు. 10వ తరగతి విద్యార్థులు పాఠశాలకు తమ బ్యాచ్ జ్ఞాపకార్థం ఐరన్ బీరువాను బహుమతిగా ఇచ్చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు ఉమామహాపాత్రో, ప్రశాంత్ కుమార్ మహంతి, జామి సాయిరాజు, గొలియా ప్రకాశరావు, రాజేంద్రకుమార్ పండా, ఎం.శంకరరావు, బ్రహ్మానంద మహాపాత్రో, సురేష్‌కుమార్, సునీల్, రాము, ఆనెల అప్పారావు, బాల సరస్వతి, ప్రసాద్, పైల పద్మావతి, బి.నరసమ్మ శోభ తదితరులు పాల్గొన్నారు.

అరసవల్లి అభివృద్ధికి కృషి చేస్తా..!

- రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు
- వైభవోపేతం.. ధర్మకర్తల పాలక మండలి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-అరసవల్లి : ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అరసవల్లి సూర్య నారాయణ స్వామి దేవ స్థానానికి సంబంధించి నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం మంగళవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."అరసవల్లి క్షేత్రాన్ని ఉద్దేశిస్తూ ఇటువంటి అరుదైన దేవాలయం దేశంలో ఎక్కడా లేదని, ప్రత్యక్ష దైవం అయిన సూర్య భగవానుడి ఆశీస్సులు పొందేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు ఇక్కడికి వస్తున్నారన్నారు. జీవి మనుగడకు కారణం అయ్యే సూర్య భగవానుడ్ని ప్రత్యక్ష దైవం అని అంటామని, సూర్య నమస్కారాలు అన్నవి మన రుషులు మనకు ఇచ్చిన సంప్రదాయమన్నారు. వారసత్వ సంపద. ఇదే ఇప్పుడు ప్రపంచ స్థాయిలో పాటిస్తున్నారు యోగా రూపంలో ఇటువంటి సంప్రదాయలు ముందున్న తరానికి అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. ధర్మకర్త అంటే అర్థం ఇది ఒక అజమాయిషీ ఉన్న పదవీ కాదన్నారు. పాలక మండలికి సంబంధించి ఆలయ ప్రధాన అర్చకులు ఎక్స్ అఫిషియో మెంబర్ ఇప్పిలి శంకర్ శర్మ ఉంటారని, వ్యవస్థాపక ధర్మకర్త గా ఇప్పిలి జోగి సన్యాసిరావు, ప్రభుత్వం నియమించిన ధర్మకర్తలుగా మండవిల్లి రవి, దుక్క గన్నిరాజు, జలగడుగుల శ్రీనివాస్, మైలపల్లి లక్ష్మీ జగదీశ్వర రావు, ద్వారపు అనురాధ, జోగి.మల్లెమ్మ, నెమలిపురి కోటేశ్వర చౌదరి, కొంచాడ సోమేశ్వరరావు, లాభ లోకేశ్వరి, లుకలాపు గోవిందరావు వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, ఈవో హరి సూర్య ప్రకాష్, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ మెంటాడ పద్మావతి, సాదు వైకుంత రావు, శిమ్మ రాజశేఖర్, మెంటాడ స్వరూప్, కోణార్క్ శ్రీనివాస్ రావు, డాక్టర్ పైడి మహేశ్వరరావు, వి.నాగరాజు, సుంకరి కృష్ణ, అందవరపు ప్రసాద్, కొంక్యాన మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆసరా సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత : ఏపీఎం

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండల పరిధిలో స్వయం శక్తి సంఘాలలో సభ్యులుగా ఉండి వైయస్సార్ ఆసరా మరియు వైయస్సార్ చేయూత లబ్ధిదారు లందరికి, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మా రావు తన సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాల యంలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సిబ్బంది శిక్షణ మరియు సమీక్షా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ, మరియు సంఘం వారీ సభ్య లందరికీ ఫైనాన్షియల్ లిటరసీ పై అవగా హన కల్పిస్తూ, సంఘం వారీగా, సభ్యురాలి వారీగా ఖాతాలకు వైయస్సార్ ఆసరా నిధు లను జమ చేస్తూ, సభ్యులంద రకు క్షుణ్ణంగా అర్థమయినట్లు వివరించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు లావాదేవీలు జరపరాదని సూచించారు. చెక్కు లేదా ఆన్లైన్ ట్రాన్స్ఫర్ ద్వారా పారదర్శకంగా ప్రతి లావాదేవీను తీర్మానం పుస్తకంలో పొందు పరిచి సభ్యులందరి ఆమోదం పొంది సంత కాలు చేసిన తరువాత మాత్రమే బ్యాంకు లకు అప్రోచ్ అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అకౌంటెంట్ కళ్యాణి ,క్లస్టర్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పాత రైల్వే వంతెనను తెరిపించాలి

పలాస రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-పలాస : శిధిలావస్థకు చేరుకుందని మూసి వేసిన పాత రైల్వే వంతెనను తెరిపించాలని, ఇది మూసి వేయడంతో రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న నర్సిపురం ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఈ వంతెనను తెరిపించాలని పలాస రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం రైల్వే వసతి గృహంలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఖుర్దా డివిజన్ ఈస్టుకోస్టు అసిస్టెంట్ మేనేజర్ మనోజ్ భరత్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ చాలా ఏళ్ల నుంచి నర్సిపురం వంతెన పై నుంచే ఆ ప్రాంత వాసులు రాకపోకలు సాగిస్తున్నారని, ఇటీవల వంతెన శిధిలావస్థకు చేరుకుందని ఉద్దేశంతో మూసి వేశారని అన్నారు. అయితే ప్రజలు రాకపోకలకు వీలుగా వంతెన తెరిపించాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్ సమీపంలో ఎటిఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పలువురు రైలులకు పలాస స్టేషన్‌లో హాల్ట్ కల్పించాలని కోరారు. దీనిపై అసిస్టెంట్ మేనేజర్ మనోజ్ భరత్ మాట్లాడుతూ నర్సిపురం వంతెన విషయాన్ని డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లి వంతెన తెరిపించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పలాస రైల్వేస్టేషన్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో పలాస రైల్వేస్టేషన్ మేనేజర్ కుమార్ దాస్, అభివృద్ధి కమిటీ సభ్యులు డబ్బీరు భవానీ, మీసాల సురేష్‌బాబు, పి.వి.సతీష్, ఎన్.విశ్వేశ్వరరావు, రేవతీశ్రీనివాస్, జి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో 'శివ కుమార్' సిద్ధహస్తుడు

- అబ్బురపర్చేలా ఎన్నో చిత్రాలు
- వన్‌టౌన్ ఎస్ఐ బలివాడ గణేష్ అభినందన

విశాలాంధ్ర-(శ్రీకాకుళం టౌన్ : బరంపురం ఎన్.సి.సిలో విధులు నిర్వర్తిస్తున్న సింహాచలం కుమారుడు కె.శివ కుమార్ స్థానిక కేవీలో తొమ్మిదో తరగతి చదువుతూ చిత్ర కళారంగం వైపు అడుగులు వేస్తున్నాడు. శివకుమార్ ఏ చిత్రం గీసినా అందంతో కట్టిపడేస్తుంది. వివిధ రంగాల్లో ప్రసిద్ధులైన వారి చిత్రాలు ఎన్నో తన కళాకందంతో జాలువారాయి. బొమ్మలు గీయడం అంటే వెన్నతో పెట్టిన విద్య. అచ్చు గుద్దినట్లు సహజత్వం ఉట్టిపడేలా చిత్రాలు తీర్చిదిద్దడంలో ఆ విద్యార్థి దిట్ట. చిన్నప్పటి నుంచి చిత్రలేఖనంపై మక్కువతో ఖాళీ సమయాలలో అబ్బుర పర్చేలా ఎన్నో చిత్రాలు గీస్తున్నాడు. ఈ విద్యార్థిలోని చిత్రకళను గుర్తించిన శ్రీకాకుళానికి చెందిన నాని టాట్టూస్, కె. శివకుమార్ ను వెన్నుతట్టి ప్రోత్సహిస్తుండడంలో ఆ రంగంలో మరింత రాణిస్తున్నాడు. సెలవులు కావటంతో శ్రీకాకుళానికి వచ్చి 'ప్రకృతి పర్యావరణం' పై చిత్రాన్ని వేస్తుండగా వన్‌టౌన్ ఎస్ఐ బలివాడ గణేష్ కంట పడటంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్‌ను పిలిపించి, వివరాలు అడిగి అభినందించి మాట్లాడుతూ శివ గీసిన చిత్రాలు చూస్తే ఎవ్వరైనా నివ్వెరపోవాల్సిందేనని, చూస్తుండగానే చిత్రాన్ని మలిచాడని, అటు చదువులోను రాణించి, చిత్రలేఖనంపై దృష్టి పెడుతూ అద్భుతాలను సృష్టిస్తూ అందరిచేత శబాష్ అనిపించుకుంటూ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. శివను ఎస్ఐ గణేష్‌తోపాటు, వీరఘట్టం ప్రభుత్వ పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయురాలు బలివాడ స్వాతి ప్రత్యేకంగా చరవాణి ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాని టాట్టూ సభ్యులు, మహేష్, కుమార్, వెంకటేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం ఊడికలపాడు గ్రామంలో వెలిసిన శ్రీరామమందిరంలో నవమి ఉత్సావాలు భద్రాచలంకు తలపించేలా మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు ఈ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలతో పండగల జరుగుపుకుంటారు. మొదటి రోజు మంగళవారం ఉదయం 7గంటలకు శివశంకర భక్తభజనబృందం వారిచే నృత్య గీతాలతో అశేష భక్తజన సంధోషం మధ్య స్వామి వారి తీరువీది కార్యక్రమం సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి, మాజీ సర్పంచ్ గొండు లక్ష్మణరావు, ఆలయధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, వేలాదిమంది భక్తులుతో నిర్వహించారు. అనంతరం ప్రముఖవేద పండితులు సునరావు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో స్వామివారికిచక్రతీర్థస్థానాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం సుమారు 100 మంది మహిళలచే కుంకుమ పూజలు నిర్వహించారు. రాత్రికి హరికథ కాలక్షేపం నిర్వహించారు.

పక్కా ప్రణాళికతో చదవాలి



విశాలాంధ్ర-పలాస : విద్యార్థులు భవిష్యత్‌లో ఎదైనా సాధించాలంటే పక్కా ప్రణాళికలతో సాధించాలని దీనికి నిరంతర శ్రమ అవసరమని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు అన్నారు. మంగళవారం పాఠశాలల ఆవరణలో వార్షికోత్సవంతో పాటు పదో తరగతి విద్యార్థుల విడ్కోల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క విద్యార్థిలో ఒక్కొ చాలెంట్ ఉంటుందని, దానిని తెలుసుకోగలిగితే ఆయా రంగాల్లో వారే గొప్ప వ్యక్తులు కాగలరని అన్నారు. విద్యార్థులు వారిలో వారు తక్కువగా తలచుకోవద్దని, ప్రతి ఒక్కరిలో నైపుణ్యం ఉంటుందని, ఉత్తమ పలితాలతో పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.వి.రమణారావు, కొయ్యల శ్రీనివాసరావు, పద్మలోచనం, జనార్ధనరావు, పద్మ, శివప్రసాద్, యామిని, వాసంతి, కిశోర్, భీమశంకర్, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మీబాయి, రాజేశ్వరి, రామన్నాయుడు, విష్ణు ఆచారి, మోహనరావు, రవితేజ, కోటేశ్వరరావు, తులసిరాణి, సునీల్‌లతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా లోకానికి అండగా ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్రంలో మహిళాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని, అన్ని సంక్షేమ పథకాలు మహిళల ద్వారానే అందివ్వడం జరుగుతుందని జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. "వైఎస్సార్ ఆసరా" పథకం క్రింద మూడవ విడతగా మహిళల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్న నేపథ్యంలో మంగళవారం స్థానికంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర రావు, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రర తదితరులతో కలిసి స్వయం సహాయక సంఘాల సభ్యులకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు రాష్ట్రం లో 6,419.89 కోట్ల రూపాయలను 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్క చెల్లెమ్మల ఖాతాలలో నేరుగా ముఖ్యమంత్రి మీట నొక్కడం ద్వారా జయ చేయడం జరుగుతుందని, మరోసారి రాష్ట్రంలో వై.సి.పి ప్రభుత్వం ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని పాలన సాగిస్తేనే పరిస్థితులు చక్క బడి మహిళా సాధికారత సాధ్య పడుతుందని ప్రతీ మహిళా గమనించి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేసారు. సంక్షేమం, సామజిక న్యాయం, సాధికారత, మాతృమూర్తుల బిడ్డగా, ఆడపడుచులకు అన్నగా, ముఖ్యమంత్రి వేసే ప్రతి అడుగు మహిళల కోసమేనని ఈ ప్రభుత్వంలో మహిళలే మహారాణులు అని అన్నారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయను స్వయం సహాయక పొదుపు సంఘాల మహిళలు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ వైస్ ఛైయిర్‌పర్సన్ లాభాల స్వర్ణమణి, వైస్ ఎమ్పీపీ దువ్వు వివేకానంద, యలమంచి నీలయ్య, కారంగి మోహన్ రావు, దక్కత నూకయ్య, పిట్ట మామయ్య, సర్పంచ్లు,పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న చలో ఢిల్లీ పోస్టల్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మందస : కార్మిక, కర్షక హక్కుల సాధన కోసం ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మందస కార్యాలయంలో చలో ఢిల్లీ పోస్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన మోడి నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులు ప్రజా సమస్యలను మరింత జఠిలం చేస్తుందని మండి పడ్డారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై పోరాడి ప్రజా అనుకూల విధానాల అమల కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించే పోరాట ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్.దిలీప్ కుమార్, ఎం.ధర్మారావు, ఎస్.వల్లభ, క్రిష్ణలు పాల్గొన్నారు.

అనాథ బాలలకు మిషన్ వాత్సల్య పథకం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : అనాథ పిల్లలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా, ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆశాఖ అధికారులు ఒక నోటిఫికేషన్‌లో ప్రకటించారు. అనాథ పిల్లలు ఈ పథకానికి అర్హులని పూర్తి వివరాల కోసం టెక్కలి స్త్రీ సిస్టెన్షన్ శాఖ అధికారులను కలవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

మార్కెట్ ఆశీలు పాట శైలాడ పాపారావు కైవసం

విశాలాంధ్ర-హిరమండలం : మండల కేంద్ర మైన హిరమండలం మేజర్ పంచాయతీ పరిధిలోని 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్‌లో రోజువారీ ఆశీలు వసూలు చేసేందుకు వేలం పాట మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఈవోపిఆర్డీ ఎస్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేలంపాట పోటాపోటీగా నిర్వహించగా హిరమండలం దిగివీధికి చెందిన సైలాడ పాపారావు రూ.6.40 లక్షలకు దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో 15 మంది పాల్గొనగా బహిరంగ వేలం పాటలో అధిక మొత్తాన్ని పాడుకున్న సైలాడ పాపారావుకు పాటను ఖాయం చేశారు. గత ఏడాది రూ.5.65 లక్షలకు పాట ఖరారు కాగా, ఈ ఏడాది అదనంగా రూ. 75 వేలు చేకూరింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈఓ ఎ.నరిసింగరావు, సర్పంచ్ దేవుదల సుందరమ్మ, బిల్ కలెక్టరు ఎం.శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై దృష్టి సారించండి : డీఈ శేషయ్య

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలంలో నిర్మాణం అవుతున్న జగనన్న కాలనీలు, నూతనంగా నిర్మిస్తున్న కాలని నిర్మాణాలపై దృష్టి సారించాలని గృహ నిర్మాణ శాఖ డి జొన్నవిత్తుల శేషయ్య అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయాల గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో కాలనీలో మంజూరు నిర్మాణాల వివరాలు సమాచారం ఎప్పటికప్పుడు తెలియ జేయాలని అన్నారు. ఇప్పటివరకు జరిగిన నిర్మాణాలకు యం బుక్కులు రికార్డు చేసి బిల్లులు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం

విశాలాంధ్ర-పొందూరు : చిరుదాన్యాల తీసుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చని, అలాగేఉన్న ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తాడివలస జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎల్. హేమనా చార్యులు ఐసీడీఎస్ సూపర్వైజర్ టి, లక్ష్మి అన్నారు. పోషణ పక్కా కార్యక్రమాల్లో భాగంగా తాడివలస పాఠశాలల్లో చిరుదాన్యాల ఆవశ్యకతపై కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చిరుదాన్యాల ఉపయోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మానవహారం నిర్వహించారు.

ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి : సర్పంచ్ ప్రసాద్

విశాలాంధ్ర-కవిటి: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ పూడి వరప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని బట్టివానిపాలెం గ్రామంలో కవిటి అంగన్వాడీ సెక్టార్ పరిధిలో పోషణ్ పక్వాడా పక్షోత్సవా లను మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా పోషకాలతో కూడిన ఆహార పదార్థాల ప్రదర్శన చేపట్టారు. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, చిన్నారుల రక్తహీనత, పోషణ లోపాన్ని గుర్తించి వాటిని నివారించేందుకు కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీల్లో అందించే పోషకాహారాన్ని విధిగా అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో సూపర్వైజర్ మాదిన సుజాత, అంగన్వాడి కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సెమ్స్ ఒలింపియాడ్ పోటీ పరీక్షలతో మెదడుకు మేత

ప్రధానోపాధ్యాయులు డాక్టర్ రామారావు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : డాక్టర్ అబ్దుల్ కలాం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమ్స్ ఒలింపి యాడ్ పోటీ పరీక్షలతో మెదడుకు మేత ఏర్పడుతుందని సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు అన్నారు. మంగళవారం సంతబొమ్మాళి ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా, ఈ పాఠశాల నుంచి పదోన్నతి పొందిన కొన్న సన్యాసి, సత్యనారాయణలకు ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా సెమ్స్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంగూరు రామారావు మాట్లాడుతూ, మొదటి స్థాయిలో సంస్థ నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ఈనెల 19న జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలకు ఎంపికయ్యారని, వారి ప్రతిభను గుర్తించిన డాక్టర్ అబ్దుల్ కలాం స్వచ్ఛంద సంస్థ ద్వారా జారీ చేసిన మెరిట్ సర్టిఫికెట్ లు ప్రధానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జలుమూరు చిన్నవాడు, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బరాటం కామరాజు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, సుదర్శనరావు, లింగరాజు, రోజారమణి, భవాని, రజని, మయూరి, శ్వేత మహాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వహించండి : జిఆర్‌పి సిఐ

విశాలాంధ్ర-ఆమదాలవలస: రైల్వేలో నేరాలను అదుపు చేసేందుకు, ఎస్పి, లోకల్, ఆర్ పి ఎఫ్, జి ఆర్ పి పోలీసులు సమన్వయంతో వ్యవహరించి రైల్వేలో నేరాలను అరికట్టాలని జిఆర్‌పి సిఐ కె వెంకటరావు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ ఆమదాలవ లసలో జిఆర్పి పోలీస్ స్టేషన్ సందర్శించి మాట్లాడారు. వేసవికాలం సందర్భంగా రైళ్లలో, ప్లాట్ఫార్ముల పైన రైల్వే ఆవరణల లో నిఘా కట్టుదిట్టం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించిన నాడే సాధ్య పడుతుందన్నారు. రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్టాల్స్ వద్ద పని చేసే కూలీలతో కోఆర్డినేషన్ పెంచుకొని మిత్రుత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా అక్రమ రవాణాలు, మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు తరలింపు వంటి వాటిపై నిఘా ఏర్పాటు చేసి దొరికిన వెంటనే కేసు నమోదు చేసి రిమాండ్ పంపించాలని తెలిపారు. స్టేషన్ పరిధిలోని అన్ని రికార్డు లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటు ఆర్ పి ఎఫ్, జిఆర్పిఎఫ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో రెండు బోర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ట్రిపుల్ ఐటి శ్రీకాకుళం క్యాంపస్ లో నీటి సమస్య పరిష్కారానికి రెండు బోర్లను ఏర్పాటు చేశారు. ఈ క్యాంపస్ లో ప్రస్తుతం నాలుగు బాచీలకు చెందిన 3,500 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ క్యాంపస్లో ఐదు బోర్లు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో నీటి అవసరాలను తీర్చలేక పోతున్నాయి. దీంతో నీటి సమస్య ఉత్పన్నమైంది. ఇటీవల క్యాంపస్ ను సందర్శించిన ఛాన్సలర్ ప్రొఫెసర్ కే సి రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లగా రెండు బోర్లను మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం రెండు బోర్లును తవ్వారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా బోర్లని ఏర్పాటు చేశారు దీంతో ఈ సమస్యకు చాలా వరకు పరిష్కారం అవుతుందని ట్రిబుల్ ఐటీ అధికారులు అభిప్రాయపడుతున్నారు ఈ కార్యక్రమంలో ఓఎస్డి ప్రొఫెసర్ ఎల్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో ట్రిపుల్ ఐటి విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళం క్యాంపస్ లో పియుసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి రేవతి జాతీయస్థాయి హాకీ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రతిభ చూపింది. ఈనెల 19 నుంచి 26వ తేదీ వరకు తమిళనాడులో నిర్వహించిన ఆల్ ఇండియా సౌత్ జోన్ అండర్ - 18 బాలబాలికల హాకీ ఛాంపియన్షిప్ పోటీల్లో ఆంధ్ర బాలికల జట్టు తరఫున పాల్గొని జాతీయ స్థానంలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. రేవతి కాంస్య పతకం సాధించడం పట్ల క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వర్ రావు, ఓ ఎస్ డి ప్రొఫెసర్ ఎల్ డి సుధాకర్, ఏవో ముని రామకృష్ణ, డీన్ మోహన్ కృష్ణ చౌదరి ఏ ఎఫ్ ఓ అసిర్నాయుడు తదితరులు అభినందించారు.

అంగన్వాడీ కేంద్రాలకు ఫ్యాన్లు, స్టీల్ ప్లేట్లు గ్లాసులు వితరణ

విశాలాంధ్ర - మెళియాపుట్టి : గ్రామంలోనున్న రెండు అంగన్వాడీ కేంద్రాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లతో పాటు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వితరణగా పెద్దపద్మాపురం గ్రామస్తులు బైపోతు సత్యం, దుబ్బ లోకేశ్వరరావు అందించారు. పెద్దపద్మాపురం గ్రామంలో గల రెండు అంగన్వాడి కేంద్రాలలో ఫ్యాన్లు లేకపోవడం వల్ల పిల్లలు వేసవి తాపానికి గురై చాలా ఇబ్బందులు పడుతున్నారని అంగన్వాడీ సిబ్బంది, పర్యవేక్షకురాలు పుణ్యవతి గ్రామ సభల్లో ప్రస్తావించడంతో వారి అభ్యర్థన మేరకు అంగన్వాడి 2వ సెంటరుకు గ్రామస్తులు బైపోతు సత్యం ఒక ఫ్యాన్, స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, అలాగే సెంటర్ 1 కు గ్రామస్తులు దుబ్బ లోకేశ్వరరావు ఒక ఫ్యాను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మంగళవారం నాడు అందించారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రానున్న వేసవితో పాటు పదకొండేళ్ళ తర్వాత పట్టణంలో పెద్ద ఎత్తున ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీ స్వేచవతి అమ్మవారి సంబరాలు జరుగుతున్నందున ప్రజలు నీటికి ఇబ్బందులు పడకూడదని మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.రమేష్, ప్రజారోగ్య విభాగం పర్యవేక్షకుడు ఉపేంద్రలతో కలిసి వీధి దీపాలు, రోడ్లు, పారిశుధ్యం, నీటి సరఫరా అంశాలు సమీక్షించారు. ప్రతీ వీధిలో వీధి దీపాలు, శానిటేషన్, త్రాగునీటి సరఫరా సవ్యంగా జరగాలని కోరారు. ప్రస్తుతం 5మోటర్ల బాగా పని చేస్తున్నాయని, మరమ్మత్తులకు ఇచ్చిన మోటర్లను బాగు చేయించి అదనపు వినియోగానికి సిద్ధం చేసుకోవాలని , బోర్ వెల్స్ మరమ్మత్తులు ఎక్కడ ఉన్న వెంటనే పూర్తి చేయాలని అందుకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, ఇన్ఫిల్ట్రేషన్ వెల్, వీధుల్లో బావులు శుభ్రంగా ఉంచాలని వారానికి ఒక్కసారి క్లోరిన్ లేదా బ్లీచింగ్ వేయాలని ఆదేశించారు. వేసవి కాలంలో ప్రజలకు నీటి యద్దడి లేకుండా చూసుకోవాలి ఛైయిర్‌పర్సన్ కమీషనర్‌తో పాటు ఇతర సిబ్బందిని కోరారు. రాత్రి పూట ప్రజలకి ఇబ్బంది రాకుండా వీధి దీపాలు పర్యవేక్షించాలని, మరమ్మతులకు గురైన వెంటనే బాగుచేయలని, కొత్త ఎల్.ఈ.డి లైట్స్‌కు టెండర్లు పిలవడం జరిగిందని సంబరాలు నాటికి మెటరీల్ వెంటనే తెప్పించుకుని అన్ని చోట్ల లైట్లు వెలిగేనట్టు చర్యలు తీసుకోవాలి కోరారు. అమ్మవారి సంబరాల నేపథ్యంలో అవసరమైన చోట కాలువలపై కవర్ స్లాబ్‌లు ఏర్పాటు చేయించాలని, ప్రజారోగ్యం విషయంలో శానిటేషన్ తప్పనిసరి అని, వీధులు, కాల్వలు శుభ్రంగా ఉండాలని, అంటువ్యాదులు ప్రబలకుండా బ్లీచింగ్ , స్ప్రేలు చేయిస్తూనే ఉండాలని అన్నారు.

పదవులేనా... ప్రజా సమస్యలు పట్టవా : నిలదీసిన జనసేన

విశాలాంధ్ర-ఆమదాలవలస : రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని, నియోజక వర్గాన్ని పాలించే వారికి పదవులు తప్ప అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కనీసం మచ్చుకైనా కనిపించడం లేదని జనసేన ప్రతినిధి పేడాడ రామ్మోహనరావు నిలదీశారు. ఆమదాల వలస నుంచి శ్రీకాకుళం వెళ్లే రహదారి వద్ద మంగళవారం మానవహారం నిర్మాణం చేసి నాయకుల చర్యలను దుయ్యబట్టారు. రోడ్డు దుస్థితిని వివరిస్తూ మానవహారం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రోజుకు కొన్ని వేల మంది ప్రయాణికులు ఇబ్బందులుపడుతున్నారని, అయినా ఒక పక్క ఆమదాలవలస నియోజవర్గంలో (సభాపతి) తమ్మినేని సీతారాం మరో వైపు శ్రీకాకుళంలో (క్యాబినెట్ రెవెన్యూ మంత్రి)ధర్మాన ప్రసాదరావు లు పజలు సమస్యలు పటించుకోకపోవడం దీనికి కారణం కాదా అని నిలదీశారు. పదవులే గాని ప్రజా సమస్యలు పట్టవా అంటూ నిరసన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు పట్టించుకొని వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే ప్రజలు అందరి తరుపున జనసేన పార్టీ నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడనని అన్నారు. రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి అలాగే గర్భిణీ స్త్రీలు, ఉద్యోగులు, విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారని త్వరగా పనులు మొదలు పెట్టేలా గుత్తేదారులకు, అధికారులకు పాలకులు ఆదేశాలు ఇవ్వాలని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు పైడి మురళి మోహన్, గణేష్, కోటేష్, ధనుంజేయ రావు, బాలకృష్ణ, యశ్వంత్, తవిటినాయుడు, రాధాకృష్ణ, శ్రీధర్, నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి తడిసిన పలు పుస్తకాలు, ఫైళ్లు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : రెండు రోజుల క్రితం కురిసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి మెలియపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక శాఖ గ్రంధాలయంలోని వర్షం నీరు చేరడంతో పుస్తకాలతో పాటు ముఖ్యమైన ఫైల్స్ సైతం తడిసినట్టుగా తెలుస్తుంది. ప్రభుత్వం విడుదల చేస్తున్న నోటిఫికేషన్ తెలుసుకునేందుకు నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు ప్రతి నిత్యం శాఖ గ్రంధాలయానికి వస్తూ ఉంటారు. అయితే అక్కడ ఉన్న వాటిల్లో వారికి ఉపయోగపడే వాటిని చదువుకోవటం వంటి వాటిని యువత చేస్తుంటారు. వర్షాలు పడితే శాఖ గ్రంధాలయానికి వచ్చే పాటకులకి మాత్రం సమస్యలు తప్పవు. ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు చెందిన పుస్తకాలు తడిసి ముద్దయ్యాయని, ముఖ్యమైన పాత ఫైల్లు సైతం తడిసి చెదలు పడుతున్నట్టుగా తెలుస్తుంది. అయితే పలుమార్లు స్థానిక నాయకులతో పాటుగా అధికారులకు సైతం శాఖ గ్రంధాలయ మరమ్మతులు గూర్చి తెలియజేసినప్పటికీ ఫలితం కనిపించడం లేదని, ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి శాఖ గ్రంధాలయానికి మరమ్మతులు చేపించి నిరుద్యోగులు యువతకు, విద్యార్థులకు, పాటకులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంతీయలు కోరుతున్నారు.

పౌష్టికాహారం పట్ల శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : కుటుంభ వ్యవస్థలో గృహిణుల పాత్ర కీలకమైందని, స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంభం ఆరోగ్యంగా ఉంటుందని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ళ దిలీప్ అన్నారు. వార్డు పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పట్ల అవగాహన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అంగన్వాడీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మహిళల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రస్తుతం అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా ఉండటంతో పాటు పిల్లల ఆరోగం కోసం వారికి తగిన పౌష్టికాలు అందివ్వడంపై తగిన శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది జయలక్ష్మి, కోమలి, సురేఖ, ఫాతిమ, పుణ్య, ఉమ, జ్యోతి, డిల్లేశ్వరి, మహిళా సంరక్షణ విభాగం సిబ్బంది సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

బెంతు ఒరియాలకు న్యాయం చేయండి



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : బెంతో ఒరియా యువజన ప్రతినిధులు జగనన్న విద్యా దీవెన అందక అవస్థలు పడుతున్నారని, ఇటీవల ప్రభుత్వం బెంతో ఒరియాల సామాజిక వర్గానికి ఎస్టీ కుల ధృవీకరణ పత్రాల జారీ పునరుద్దరణ కోసం నియమించిన రిటైర్డ్ ఐ ఏ ఎస్ శ్యామ్యూల్ ఆనంద్ నేతృత్వంలో ని ఏకసభ్య కమిషన్ నివేదిక ప్రభుత్వానికి సమర్పించినా, అందులో బెంతో ఒరియాల ప్రస్తావన లేకపోయిందని బెంతో ఒరియా యువజన సంఘం ప్రతినిధులు ఆవేదన చెందారు. ఈ మేరకు సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ చొరవతో బెంతొరియా సంఘం ప్రతినిధులు, శ్రీకాకుళం జిల్లా బెంతొ ఒరియా సంఘం మాజీ అధ్యక్షులు రజని కుమార్ దొళాయిలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ రెడ్డిని కలిసి బెంతో ఒరియాలకు ఎస్టీ సర్టిఫికెట్స్ జారీ పునరుద్దరణకు ఆదేశాలు జారీ అయ్యేలా చూడాలని వినతి పత్రం సమర్పించినారు. బెంతో ఒరియా విద్యార్థుల కష్టాలను తెలియజేసారు. బెంతొరియాల సమస్య పరిస్కారానికి ప్రభుత్వం, ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని ఇంకొన్ని వివరాలు ఆ అంశానికి సంబందించి ముఖ్యమంత్రికి సమర్పించమని సూచించారని సాడి శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెంతొరియా యువజన సంఘం అధ్యక్షులు సుమన్ బిసాయి, కార్యదర్శి దుదిష్టి మఝి, జగన్ బిసాయి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నర్తు రామారావుకు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర-కవిటి : శ్రీకాకుళం స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికై న నర్తు రామారావుకు కొత్త పుట్టుగ గ్రామం లోని ఆయన కార్యాలయంలో మంగళవారం పలాస నియోజకవర్గం లోని మందస మండల ఎంపీపీ డొక్కరి దానయ్య, జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాష్,యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషగిరి యాదవ్, పలువురు సర్పంచ్లు,ఎంపీటీసీలు, యాదవ కుల పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోంపేట, కంచిలి వెలుగు ఏపిఎంలు ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎంపీపీ నర్తు చామంతి లకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆర్థిక ఇబ్బందుల తాళలేక సూసైడ్ చేసుకుంటున్నామంటూ సెల్ఫీ వీడియో

వడ్లపూడి నిర్వాసితకాలనీలో కలకలం

విశాలాంధ్ర-కూర్మన్నపాలెం : ఆర్థిక ఇబ్బందుల తాళలేక సూసైడ్ చేసుకుంటున్నామంటూ దంపతులు తీసుకున్న సెల్ఫీ వీడియో కలకలం రేపుతోంది. విశాఖనగరంలో జీవిఎంసి 87వవార్డు లోగల వడ్లపూడి నిర్వాసితకాలనీలోగల తిరుమలానగర్‌కు చెందిన చిత్రాడ వరప్రసాద్ దంపతులు తాము ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు నిన్న సాయంత్రం తాముంటున్న ఇంట్లోనే ఓ సెల్ఫీ వీడియోలో చెప్పారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఆత్మహత్య చేసుకుంటున్నామని కుమారుడు, బంధువులకు సెల్ఫీ వీడియో పంపించారు. "ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేకపోతున్నాము. ఇక మేము వెళ్తున్నాం.. మీరు జాగ్రత్త.. అమ్మమ్మను చూసుకోండి. అల్లుడు గారు మా కుమార్తెను బాగా చూసుకోండి. మీకు ఇవ్వాల్సినవి ఇవ్వలేకపోతున్నాము ఏమీ అనుకోవద్దు." అంటూ సెల్ఫీ వీడియోలో ఆవేదనను వ్యక్త పరిచారు. మా పిల్లలను బాగా చూసుకోండి అంటూ బంధువులను ఉద్దేశిస్తూ దంపతులు తీసిన వీడియో కన్నీరు తెప్పిస్తోంది. వీడియో చూసిన కుమారుడు, బంధువులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే దంపతుల కోసం గాలించడం మొదలుపెట్టారు. అయినప్పటికీ వారి ఆచూకి లభించలేదు. అయితే అనకాపల్లి జిల్లాలోని ఏలేరు కాలువ వద్ద దంపతుల బ్యాగు, దుస్తులు లభ్యమయ్యాయి. దీంతో కుమారుడు కృష్ణతేజ వెంటనే దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన దువ్వాడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే దంపతులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఇప్పటి వరకు ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు తేల్చారు. దంపతుల ఆచూకీ కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

సిఐ ఆధ్వర్యంలో హెల్మెట్ అవేర్నెస్ క్యాంప్

విశాలాంధ్ర-టెక్కలి : స్థానిక జగతిమెట్ట హైవే కూడలి వద్ద సిఐ సూర్య చంద్రమౌళి ఆధ్వర్యంలో హెల్మెట్ అవేర్నెస్ క్యాంప్ ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనంపై ప్రయాణించిన వ్యక్తులను ఆపి కౌన్సెలింగ్ ఇచ్చామని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ని తెచ్చాకే ద్విచక్ర వాహనాలను ఇచ్చామని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ని ధరించే బైక్ నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్. రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భవిష్యత్ నీటి అవసరాలకు నీటి భద్రత అవసరం

విశాలాంధ్ర-పొందూరు : భవిష్యత్తులో తలెత్తే నీటికొరతను నివారించడానికి నీటి సంరక్షణ, నీటి భద్రత అవసరమని పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి. రామారా వు అన్నారు. జలశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నీటి సంరక్షణ -నీటి భద్రత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భావితరాలకు నీటి వనరులు అందించాలంటే నీటి పొదుపు, భద్రత సంరక్షణ అవసర మన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జికె వాస్తు, అధ్యాపకులు కె.సూర్యారావు, ఎం.రమేష్ గణపతిరావు మాధురి తదిదరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

విశాలాంధ్ర-పొందూరు : ఆధ్యాత్మికక్షేత్రం లేదాం శివానంద ధర్మక్షేత్రంలో మంగళవారం నుంచి శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా ప్రారరంభమయ్యాయి. సీతారామ -మహాయజ్ఞం తో ఉత్సవాలను దర్మక్షేత్రం కమిటీ ప్రారంభించింది. వివిధ గ్రామాలనుంచి. వచ్చిన వందలాదిమంది మహిళలు పూర్తి కళాశాలతో సీతారాముల విగ్రహాలను ఊరేగిం చారు. సీతారామ మహాయజ్ఞంలో భాగంగా యాగశాల ప్రవేశం జరిగింది. వాస్తు, సమగ్ర చండీయాగం కుజగ్రహోమం నిర్వహించారు. ధర్మక్షేత్రం నిర్వాహకులు అనం తరామకృష్ణ భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించారు.

చెరువులను తలపిస్తున్న పంట పొలాలు

విశాలాంధ్ర-జలుమూరు : గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు జలుమూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి పొలాల్లో నీరు చేరడంతో చెరువులు ఉన్నాయి. జలుమూరు మండలంలోని జలుమూరు, చల్లవానిపేట, కరకవలస, శ్రీముఖలింగం, నగరికటకం, కొమనాపల్లి, అల్లాడ, రామకృష్ణాపురం తదితర గ్రామాల్లో వర్షం కురుస్తుంది. వర్షం కారణంగా వాణిజ్య పంటలకు జీడి మామిడికి నష్టం జరిగింది.

చిరుధాన్యాల వినియోగంపై అంగన్వాడీలో అవగాహన

విశాలాంధ్ర-జలుమూరు : మండలంలోని చల్లవానిపేట సెక్టార్ 1 నుంచి 24 మంది అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం పోషణ్ పక్వాడ్ 2023 వేడుకల్లో భాగంగా చిరుధాన్యాల వినియోగంపై అవగాహనను ఐసిడిఎస్ పీఓ కూన రూపలత కల్పించారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం పై ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ డి. సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్ అందజేత



విశాలాంధ్ర-సీలేరు : సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్ కంప్యూటర్ సిస్టమ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మద్దిలి వినోద్‌బాబు మాట్లాడుతూ తాము అడిగిన వెంటనే కాదనకుండా వారి పైఅధికారులతో మాట్లాడి కళాశాలకు కంప్యూటర్ సిస్టమ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కంప్యూటర్ అందజేసిన సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సురేష్‌కు, డిప్యూటీ కమాండెంట్ రత్నంకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.